క్లుప్తంగా

మాజీ ఎమ్మెల్యే గణేష్‌కు కృతజ్ఞతలు



మాజీ ఎమ్మెల్యే గణేష్‌ను సత్కరిస్తున్న వివిధ విభాగాల అధ్యక్షులు

నర్సీపట్నం: నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. బూత్ కమిటీల అధ్యక్షుడు సుర్ల చంద్రశేఖర్, యూత్ అధ్యక్షుడు తమరాన శ్రీనివాసు, మున్సిపాలిటీ అధ్యక్షుడు ఏకా శివ ప్రసాద్ శాలువతో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

జానకిరాంపురం పీఏసీఎస్ సెక్రటరీగా గణేష్



సెంట్రల్ బ్యాంకు సీఈవో వర్మ నుంచి నియామక ఉత్తర్వులు అందుకుంటున్న గణేష్

రోలుగుంట: మండలంలోని జానకిరాంపురం పీఏసీఎస్ సెక్రటరీగా మడ్డు గణేష్ నియమితులయ్యారు. ఆ శాఖ సెంట్రల్ బ్యాంకు సీఈవో డి.వి.ఎస్. వర్మ నుంచి నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఇక్కడ బ్యాంకులో రుణాల మంజూరు, జమలో అవకతవకలపై బాధితుల ఫిర్యాదు మేరకు ఆ శాఖ అధికారులు బాధ్యుడైన కృష్ణను విధుల నుంచి సస్పెన్షన్ చేశారు. దీంతో కొన్నాళ్లుగా మూతపడిన బ్యాంకుకు గణేష్ నియామకంతో తెరచుకుంది. దీంతో సంఘ సభ్యులు మరలా రుణ లావాదేవీలు కొనసాగుతాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



సూచనలు చేస్తున్న ఎంఈవో వరహాలబాబు

నాతవరం: బడిఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించే బాధ్యత సీఆర్పీలు తీసుకోవాలని ఎంఈవో -2 కామిరెడ్డి వరహాలబాబు తెలిపారు. ఆయన తన కార్యాలయంలో శుక్రవారం సిబ్బందితో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటా సర్వే చేసి బడి ఈడు పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించాలన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేసి ఇచ్చిన లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు పోలుపర్తి నాగేశ్వరరావు, వెంకటలక్ష్మి సత్యవేణి గోవింద్, ఎమ్మార్సీ కార్యాలయ అధికారులు అంకంరెడ్డి శ్రీనివాసనాయుడు, సాంబనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

శివాలయం పుష్కరిణి పనులు పరిశీలన



పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజు, దేవదాయ శాఖ అధికారులు

చోడవరం: పురాతన శైవక్షేత్రాల్లో ఒకటైన స్వయంభూ గౌరీశ్వర స్వామివారి ఆలయం ప్రాంగణంలో పుష్కరిణి అభివృద్ధి పనులు ఎట్టకేలకు చేపట్టారు. ఈ పనులను ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు ఇంజినీరింగ్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. రూ. 10 లక్షలతో పనులు చేపట్టారు. పుష్కరిణిలో పాత నీరు పూర్తిగా తొలగించి, పూడిక తీసిన తర్వాత అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే చెప్పారు. శివరాత్రి ఉత్సవాలకు పనులు పూర్తి చేయాలన్నారు. పుష్కరిణితోపాటు పక్కనే ఉన్న పార్కును అభివృద్ధి చేస్తామన్నారు. మాజీ ఎంపీపీ గూనూరు పెదబాబు, దేవదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంకు ఉద్యోగుల ఆందోళన

అనకాపల్లి: స్థానిక మెయిన్ రోడ్డులో ఉన్న యూనియన్ బ్యాంక్ ఉద్యోగులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. బ్యాంకులో నియామకాలు చేపట్టాలని, తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, వారానికి ఐదు రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ నియామకాలు ఆపాలన్నారు. యూనియన్ బ్యాంకు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాండ్రేగుల హరికృష్ణ మాట్లాడుతూ వచ్చే నెల 24, 25 తేదీల్లో జరిగే బ్యాంకు ఉద్యోగుల రెండు రోజుల దేశ వ్యాప్త ఆందోళనను విజయవంతం చేయాలని కోరారు. బ్యాంకు మేనేజర్ రమేష్, సిబ్బంది శ్రీదేవి, శిరీష, రోజా, ఎ.వి.జె.రాజు, ఆదారి రాము, మాలతి పాల్గొన్నారు.

కబేళాలకు పశువులు

ఇతర ప్రాంతాలకు వాహనాల్లో తరలింపు



తిమిరాం సంతలో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన గేదెలు

వారపు సంతల్లో కొనుగోలు చేసి తరలింపు

గ్రామాల్లో తగ్గిపోతున్న పశు సంపద

నామమాత్రంగా గోశాలల నిర్వహణ



వ్యాన్‌కి ఎక్కిస్తున్న పశువులు

హైదరాబాద్, గుంటూరు, విశాఖ, రాజమహేంద్రవరం, తుని, పాయకరావుపేట తదితర ప్రాంతాల నుంచి వ్యాపారులు వచ్చి ఇలాంటి పశువుల్ని కొనుగోలు చేసి వ్యాన్లు, లారీల ద్వారా తరలిస్తున్నారు. ప్రతి నెలా జిల్లా నుంచి 3 వేల పశువుల వరకు కబేళాలకు తరలిపోతుండటంతో కొన్నాళ్లకి పశు సంపద తగ్గిపోయి పాడి పరిశ్రమ అభివృద్ధి కుంటుపడే ప్రమాదముంది. దీనికితోడు ఎక్కడిపడితే అక్కడ పశుమాంసం విక్రయాలు కూడా పెరిగిపోవడం వల్ల యథేచ్ఛగా కబేళాలకు పశువులు తరలిపోతున్నాయి. పశుగ్రాసం పెంపకంపైన ప్రభుత్వం మరింత రాయితీతో కూడిన చర్యలు తీసుకోవాలని [illegible]ంగా తరలిపోతున్నా[illegible] [illegible] కబేళాలకు తరలించే కసాయివారితో

చోడవరం: మూగజీవాలతో అక్రమ దందా రాజ్యమేలుతోంది. సంతల్లో కొనుగోలు చేసి కబేళాలకు తరలిస్తున్నారు. రాష్ట్ర సరిహద్దులు దాటించి సొమ్ము చేసుకుంటున్నారు. నిరోధించాల్సిన పోలీసులు, అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారు. జిల్లాలో 70 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉండగా, వారిలో 60 శాతం మంది పాడిపశువుల పెంపకం చేస్తున్నారు. అయితే ఇప్పుడు పాడిపశువుల పెంపకమే పెద్ద భారంగా మారింది. ఆవు, గేదె పాలతో తొణికిసలాడే రైతు కుటుంబాలు ఇప్పుడు పాల చుక్క కోసం ప్యాకెట్ పాలవైపు చూస్తున్నాయి. దేశంలోనే పేరుగాంచిన విశాఖ డెయిరీని ఏర్పాటు చేసిన ఘనత జిల్లా రైతులది. అలాంటి 'పాడి' ఇప్పుడు రైతు నుంచి దూరమవుతోంది.

విరుస్తూనే ఉంది. పంట చేతికొచ్చే సమయంలో ఏటా తుపాన్లు వచ్చి వరి పంటను నాశయం చేస్తుండటంతో వరి ఎండుగడ్డి దొరకని పరిస్థితి నెలకొంది. పాడిగేదెకు పట్టెడు పశుగ్రాసమే పెట్టలేని పరిస్థితిలో రైతులు ఉన్నారు. దాణా ధరలు భారీ పెరిగిపోవడంతోపాటు వర్షపాతం ఆశించిన మేర లేక పచ్చగడ్డి కొరత ఏర్పడి పాలిచ్చే గేదెలు, ఆవులు ఒట్టిపోతున్నాయి. ఇలా ఒట్టిపోయిన, చూడుకట్టని, వయస్సు మీరిన పశువులను, ఆశించిన మేర పాలివ్వని పాడిగేదెలను మేపడం భారంగా మారడంతో గత్యంతరం లేక సంతలో రైతు తెగనమ్ముతున్నాడు. గతంలో పాడిగేదెల

నిండిపోయాయి. జిల్లాలో తిమిరాం, తుమ్మపాల, తాళ్లపాలెం, మాకవరపాలెం, చోడవరం, యలమంచిలి, దిమిలి పశువుల సంతల్లో ఎక్కడ చూసినా యథేచ్ఛగా పాడిపశువులను వ్యాన్లకు ఎక్కించి కబేళాలకు తరలిస్తూనే కనిపిస్తున్నాయి.

కానరాని గోశాలలు

పాలు ఇవ్వకుండా ఒట్టిపోయిన పశువులను పరరక్షించేందుకు ఉన్న గోశాలల నిర్వహణ కూడా పూర్తి స్థాయిలో లేవు. దాంతో గోసంరక్షణకు ఇబ్బందిగా మారింది. గోశాలల నిర్వహణ మరింత పటిష్టపరిచి పశువులు కబేళాలకు తరలిపోకుండా చర్యలు తీసుకోవాలని గో సేవకులు కోరుతున్నారు.

రామాలయంలో విగ్రహ ప్రతిష్ట రేపు



ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న రామాలయం

నాతవరం: మండలంలో మర్రిపాలెం పంచాయతీ శివారు వెన్నలపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయాన్ని ఈ నెల 23న ప్రారంభించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రామాలయం ప్రాంగణంలో శుక్రవారం ఉదయం నుంచి వేదపండితులతో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. శనివారం ఈ పూజా కార్యక్రమాలు కొనసాగుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం ఉదయం రామాలయంలో సీతారాములు విగ్రహ ప్రతిష్ట, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

భక్తిశ్రద్ధలతో భజన

కశింకోట: కశింకోటలోని గవరపేటలో కొలువైన దుర్గమాంబ ఆలయంలో శుక్రవారం రాత్రి మహిళలు భజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాదేవి, ఇతర దేవతా మూర్తులను ఆరాధిస్తూ భక్తి పాటలు పాడి భజన చేశారు.

రామాలయ ప్రతిష్ట వేడుకలు ప్రారంభం



వేచలం రామాలయ విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో భక్తులు



విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్న రామాలయం

దేవరాపల్లి: మండలంలోని వేచలంలో సీతారామ సహిత విఘ్నేశ్వర స్వామి, లక్ష్మీదేవి ఆలయ విగ్రహ ప్రతిష్ట వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. దీంతో వేచలంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించిన రామాలయం కళకళలాడుతోంది. ఆఖరి రోజు ఆదివారం ధ్వజస్తంభం, ఆలయ శిఖర, విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. చివరి రోజు భారీ అన్నసమారాధన, పౌరాణిక నాటక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

చెత్త సంపద కేంద్రాలతో బహుళ ప్రయోజనాలు

దేవరాపల్లి ఎంపీడీవో సువర్ణరాజు



దేవరాపల్లి నాలుగు రోడ్ల కూడలిలో ప్రతిజ్ఞ చేస్తున్న క్లాప్ మిత్రలు, పంచాయతీ సెక్రటరీలు

దేవరాపల్లి: చెత్త సంపత తయారీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా పంచాయతీకి ఆదాయంతో పాటు గ్రామ ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని ఎంపీడీవో ఎం.వి. సువర్ణరాజు తెలిపారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిర్వహణపై మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమం దేవరాపల్లిలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రలు హాజరయ్యారు. చెత్త సంపద కేంద్రంతో కలిగే ప్రయోజనంపై అవగాహన ర్యాలీ నిర్వహించి, నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ సాధనకు కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో సువర్ణరాజు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో వ్యర్థాలను తడి, పొడి చెత్తగా వేరు చేసి వీధుల్లోకి వచ్చే క్లాప్ మిత్రలు(హరిత రాయబారులు)కు అందజేయాలని ప్రజలకు సూచించారు. తద్వారా ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారన్నారు. సేకరించిన తడి, పొడి చెత్తతో వర్మీ కంపోస్టు తయారీతో పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని వివరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సంపద తయారీ కేంద్రాలు వినియోగంలోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి కె.సుధాకర్‌బాబు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ వి.పి.వి. త్రినాధరావు, జామి అప్పారావు, ఎల్. లింగన్న పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం ఫ్రాన్సిస్



భారతి, హనుమంతుతో హెచ్‌ఎం రమేష్‌కుమార్

నర్సీపట్నం: నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)కు పెదబొడ్డేపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిని హెచ్‌ఎం ఫ్రాన్సిస్ శుక్రవారం అభినందించారు. ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు రుత్తల జాగృతి, కేశనకుర్తి కుసుమ కుమార్ ఇటీవల నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ టెస్ట్‌లో అర్హత సాధించారు. ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభగల విద్యార్థులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఏటా ఉపకారవేతనాన్ని అందిస్తోంది. ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ. వెయ్యి చొప్పున ఏడాదికి రూ.12 వేలు అందిస్తుంది.

రోలుగుంట: మండలంలో పలు పాఠశాలల నుంచి ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. కొవ్వూరు పాఠశాల నుంచి షేక్ ఆయేషా బేగం, బుచ్చింపేట జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ఎస్.కీర్తిప్రియ, జె.నాయుడుపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి పడాల భారతి, హనుమంతు చిరంజీవి ఎంపికయ్యారు. వీరిని ఆయ పాఠశాలల హెచ్‌ఎంలు దాడిశెట్టి రమేష్‌కుమార్, దేముడుబాబు, శేఖర్ అభినందించారు.



షేక్ ఆయేషా బేగం



కీర్తిప్రియ

నర్సింగ్ కళాశాల నిర్వాహకులను అరెస్ట్ చేయాలి



పెందుర్తిలోని ఇందిర నర్సింగ్ కళాశాల పరిసరాలను పరిశీలిస్తున్న సీపీఐ, ఏఐవైఎఫ్ ప్రతినిధులు

పెందుర్తి : నిబంధనలకు విరుద్ధంగా, అత్యంత అధ్వాన పరిసరాల్లో కళాశాల, హాస్టల్ నడుపుతూ విద్యార్థినుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పెందుర్తిలోని ఇందిర స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల నిర్వాహకులను తక్షణమే అరెస్ట్ చేయాలని సీపీఐ, ఏఐవైఎఫ్ ప్రతినిధులు ఆర్.శ్రీనివాస్, వై.రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం కళాశాలను, హాస్టల్‌ను సందర్శించి అక్కడి పరిస్థితిపై మండిపడ్డారు. పరిసరాలు అత్యంత అధ్వానంగా ఉండడాన్ని ఆక్షేపించారు. ఇలాంటి స్థితిలో కళాశాల, హాస్టల్‌ను నడపడంపై మండిపడ్డారు. వారు మాట్లాడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తూ గిరిజన ప్రాంత యువతుల ప్రాణాలతో వీరు చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస వసతులు లేకుండా హాస్టల్ నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ ఘటనపై విద్యార్థినులకు తగిన న్యాయం చేయకపోతే పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. సంఘం ప్రతినిధులు అసిరినాయుడు, అరుణ, అన్నపూర్ణ, రజని, రామలక్ష్మి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ రేపు

దేవరాపల్లి: కాశీపురం హైస్కూల్‌లో ఆదివారం టెన్త్ విద్యార్థులకు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు కాశీపురం స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం 12:30 నుంచి 02:30 వరకు టెస్ట్ జరుగుతుందన్నారు. మల్టీపుల్ చాయిస్ విధానంలో వంద మార్కులకు పరీక్ష ఉంటుందన్నారు. విజేతలుగా నిలిచిన వారికి జ్ఞాపికలతోపాటు పరీక్షకు హాజరైన ప్రతి ఒక్కరికీ స్టడీ మెటీరియల్ అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు ఆదిరెడ్డి భార్గవ్ 9397903790, ఆదిరెడ్డి గోవింద్ 7569133164లను సంప్రదించాలని కోరారు.

విధిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి



అగ్రికల్చర్ ఏడీఏ శ్రీదేవి

నర్సీపట్నం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో వ్యవసాయ శాఖ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని వ్యవసాయశాఖ సబ్ డివిజన్ ఏడీఏ శ్రీదేవి పేర్కొన్నారు. రైతులు విధిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలన్నారు. భూమి గల ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను 11 అంకెలను ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ సంఖ్య ద్వారా వ్యవసాయ సేవలను సులభతరంగా అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ పథకం ఉద్దేశం భవిష్యత్తులో పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, రాయితీపై వ్యవసాయ యంత్రాలు, పంట రుణాలపై వడ్డీ రాయితీ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీకి రైతులు మొబైల్ నంబర్ అనుసంధానించబడిన ఆధార్, పట్టాదారుని పాస్‌బుక్‌తో గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలో 73,449 మంది రైతులకు గాను 23,919 మంది రైతులు ఇప్పటి వరకు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకున్నారన్నారు. మిగిలిన రైతులు త్వరితగతిన ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేయించుకోవాలని సూచించారు.

పూతదశలో నువ్వు సాగు



గరుగుబిల్లిలో నువ్వుపంట

కె.కోటపాడు: మండలంలో రైతులు రబీ పంటగా నువ్వు సాగు చేస్తున్నారు. ఖరీఫ్ వరి కోతలు పూర్తయిన పొలాల్లో నువ్వు పంట వేశారు. ఈ పంటకు నీటి సాంద్రత తక్కువగా ఉన్నా దిగుబడి బాగుంటుందని రైతులు చెబుతున్నారు. వేసవి దృష్ట్యా ప్రధానంగా నీటి లభ్యత ఉన్న వ్యవసాయ బావులు, సాగునీటి చెరువుల సమీపంలో పొలాల్లో సాగు చేస్తున్నారు. డి.అగ్రహారం, గుల్లేపల్లి, రామచంద్రపురం, కింతాడ, పిండ్రంగి, పోతనవలస, ఆర్లి, చౌడువాడ, ఎ.భీమవరం, పాడుగుపాలెం, పైడంపేట, గరుగుబిల్లి గ్రామాల్లో 120 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. మార్కెట్‌లో నువ్వులకు మంచి డిమాండ్ ఉన్న కారణంగా సాగు లాభదాయకంగా ఉంటుందని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం పంట పూతదశకు చేరుకుంది.

ముమ్మరంగా మినప పంట తీత



వీరనారాయణంలో తీసిన మినప పంట

మాడుగుల రూరల్: మండలంలో ముమ్మరంగా మినప పంట తీత పనులు చేస్తున్నారు. మండలంలో మినప, పెసర కలిపి 321 హెక్టార్లలో సాగు చేశారు. ప్రస్తుతం మినప పంట తీత పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. పెసర పంట కొన్ని గ్రామాల్లో ఇంకా పండలేదు. ప్రస్తుతం ఉపాధి పనులు ప్రారంభం కావడంతో కూలీల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు చెరకు తోటలు చేసే పనిలో ఉన్నారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ ఈ ఏడాది ఆలస్యంగా ప్రారంభించడంతో ఒకే సారి చెరకు కటింగ్, మరో వైపు అపరాలు తీత పనుల్లో రైతులు బిజీబిజీగా ఉన్నారు.

అమ్మ భాషను మరువ కూడదు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో మూర్తి

నర్సీపట్నం: అవసరానికి అన్నీ భాషలను నేర్చుకోవాలి.. అమ్మ భాషను మరచిపోకూడదని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాజు పేర్కొన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.కృష్ణ మాట్లాడుతూ మాతృభాషలో విద్యను నేర్చుకోవడం ద్వారా విద్యార్థుల్లో మానసిక పరిపక్వత, ఆలోచనలు పరిపూర్ణంగా వికసిస్తాయన్నారు. మాతృభాష గొప్పతనాన్ని, విశిష్టతను తెలుగులో అనేక సాహితీ ప్రక్రియలు, రచయితలు గురించి తెలుగు అధ్యాపకుడు డా..ఎం.ధర్మారావు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, పద్యపఠన పోటీల్లో విజేతలకు ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు కొండలరావు, ప్రసాద్, త్రినాథ్ పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం

మాకవరపాలెం: పాఠశాలల్లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, పద్య పఠనం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈవో మూర్తి పాల్గొని మాట్లాడారు. మాతృభాష అమ్మలాంటిదన్నారు. ఈ భాషాభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలుగు భాషను బతికించుకుందాం

చోడవరం రూరల్: తెలుగు భాషను బతికించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ప్రిన్సిపాల్ పి.కిరణ్‌కుమార్ అన్నారు. కళాశాల తెలుగు విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇటాలియన్ ఆఫ్ ఈస్ట్‌గా కొనియాడబడిన తెలుగు భాష మాట్లాడేవారి సంఖ్య రాను రాను తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు దేశంలో రెండో స్థానంలో నిలిచిన నేడు ఐదో స్థానానికి పడిపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తెలుగు సాహిత్యాన్ని చదవడం అలవాటు చేసుకున్నట్లయితే ఇటు తెలుగుకు ఆదరణతోపాటు, ఉన్నత స్థానానికి ఎదిగే అవకాశం ఉంటుందని చెప్పారు. ఉపన్యాసకులు మల్లిబాబు, రాధాకృష్ణ, బి.పిచ్చమ్మ తెలుగు భాష ఔన్నత్యాన్ని విద్యార్థులకు వివరించారు. తెలుగు భాష విభాగాధిపతి జ్యోతి విద్యార్థులకు పలు ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, పద్య పఠన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోలు డి.మాల్యాద్రి, మంగమ్మ, సరస్వతి, రామలక్ష్మి, శ్రీనివాసరావు, కోమల, తాతారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్

గరిష్ట వేతనం పొందేలా ఉపాధి పనులు



సింగన్నదొరపాలెంలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఏపీవో అప్పలరాజు

కె.కోటపాడు: రోజువారీ గరిష్ట వేతనం రూ.300 పొందేలా ఉపాధి పనులను చేయాలని వేతనదారులకు ఏపీవో అప్పలరాజు సూచించారు. సింగన్నదొరపాలెంలో పీతలబంద చెరువులో ఉపాధి పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు హాజరైన 73 మంది వేతనదారుల మస్టర్ రికార్డులను ఆయన తనిఖీ చేశారు. వేసవి దృష్ట్యా పనులకు వేతనదారులు ముందుగా వచ్చి ఎండ బారిన పడకుండా చేసుకోవాలని వివరించారు. పనులకు వచ్చే సమయంలో మంచి నీటిని వెంట తెచ్చుకోవాలన్నారు. పీతలబంద చెరువులో పూడికతీత పనులకు రూ.9.87 లక్షలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకంతో వేతనదారులకు ఉపాధితో పాటు గ్రామాభివృద్ధి జరగనున్నట్లు వివరించారు. టి.ఏ గంగునాయుడు, వీఆర్పీ నాయుడు పాల్గొన్నారు.

అప్పన్నకు విశేషంగా ఆర్జిత సేవలు

సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామికి శుక్రవారం ఆర్జిత సేవలు విశేషంగా నిర్వహించారు. ఆలయ కల్యాణ మండపంలో వేదికపై స్వామి వారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలకు ఉదయం 9.30 గంటల నుంచి నిత్య కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్ర బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు తదితర ఘట్టాలతో కల్యాణం నిర్వహించారు. ఉభయదాతలకు అక్షింతలు, ప్రసాదం, శేష వస్త్రాలను అందజేశారు. అదేవిధంగా శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి గరుడసేవ విశేషంగా నిర్వహించారు.